విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, అక్టోబరు 2024

మృత్యు గంటికలు మోగిస్తున్న 44వ జాతీయ రహదారి

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు
స్పీడ్ బ్రేకర్లు వేయాలంటున్న వాహనదారులు స్థానికుల డిమాండ్

44వ జాతీయ రహదారిపై మృత్యుగంటికలు మోగిస్తోంది. ఈ రహదారి పై ప్రజల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నాయి. ఈ రహదారి పై వాహనాల రద్దీ సైతం అధికంగానే ఉంటోంది. రాప్తాడు-జాతీయ రహ దారి సర్కిల్ వరకు ప్రయాణాలు సాగించాలంటే ప్రాణాలు అరచేటిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి.గతంలో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ.. నివారించాల్సిన అధికారులు ఆ దిశగా అడుగులు వేయకుండా పెడచెవిన పెడుతున్నారని రాప్తాడు గ్రామస్థులు, వాహనదారులు పేర్కొంటున్నారు.

విశాలాంధ్ర-రాప్తాడు: మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై మృత్యుగంటికలు మోగుతూనే ఉన్నాయి.రాప్తాడు గ్రామం-జాతీయ రహదారి సర్కిల్ వరకు వాహనచోదకులు, బాటసారులు వెళ్ళి రోడ్డు దాటుకునేటప్పుడు ఎక్కడ నుంచి ఏ వాహనం వచ్చి ఢీ కొంటుందోనని భయపడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. గత ఆగస్టులో గంజి యల్లమ్మ దంపతులు రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొని కాళువిరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. తాజాగా జాతీయ రహదారి పక్కన ఈనెల 10న రాప్తాడుకు చెందిన తలారి పోతులయ్య, మరో వ్యక్తి కాలినడకన వెళ్తున్నా కూడా వెనుక నుంచి కారు ఢీ కొని అక్కడక్కడే పోతులయ్య దుర్మ రణం చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికి త్స పొందుతున్నాడు. ఇలా ఈ జాతీయ రహదారి గుండా నిత్యం వాహనాల రద్దీ ఎక్కువై తరచూ ప్రమాదాలు జరుగు తుండటంతో వాహనదారులు, బాటసారులు సైతం మృత్యు వాత పడుతు న్నారు. జాతీయ రహదారిపై సరైన భద్రత చర్యలు తీసుకోక పోవడంతోనే ప్రమాదంలో జరుగుతున్నా యని ప్రజలు ఆ రోపిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటుచేస్తే కొంతవరకైనా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చన్న అభిప్రాయం స్థానికులు, వాహనదారుల నుండి వ్యక్తమవుతోంది.

నిరుపయోగంగా సర్వీస్ రోడ్డు

రాప్తాడు గ్రామ రైతులకు ఎక్కువగా అయ్యవారిపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా వ్యవసాయ తోటలు, పొలాలు, ఇల్లు ఉన్నాయి. రైతులు ప్రతిరోజు పొలాలకు వెళ్లి పంటలకు నీళ్లు పెట్టుకునేందుకు పగలు, రాత్రితేడా లేకుండా ద్విచక్ర వాహనాలు ఎడ్లబండ్లు, కాలినడకన వెళ్తుంటారు. జాతీయ రహదారి దాటుకునే సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా అయ్యవారిపల్లికి వెళ్లే రహదారికి, జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డు ఉన్నా కూడా ముళ్లపొదలు పెరిగి నిరుపయోగంగా మారింది. పొలాలకు వెళ్లే వారితో పాటు ఇతర గ్రామాలకెళ్లే ప్రయాణికులు కూడా జాతీయ రహదారిపైనే వెళ్లాలి. డాల్ఫిన్ హెూటల్ దగ్గరలోని సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయండి మహా ప్రభో

రాప్తాడు వై.జంక్షన్‌లోని జాతీయ రహదారిని దాటుకునేటప్పుడు వాహన చోదకులు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోడ్లకూడలి కావడంతో ఏవైపు నుంచి ఎలాంటి వాహనం వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో రోడ్డు దాటుకునేటప్పుడు అనేకమంది ప్రమాదానికి గురై కాళ్లు, చేతులు విరిగిన పరిస్థితి కూడా ఉంది. దాదాపు 7 నెలల క్రితం విధి నిర్వహణలో భాగంగా రామగిరికి ద్విచక్ర వాహనంలో దంపతులు వెళ్తుండగా ఒకరు స్పాట్ లోనే దుర్మరణం చెందిన సంఘటన జరిగింది. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేయాలని ప్రజలు మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు.

పండుగ పూట సామాన్యులకు బిగ్ షాక్
భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు

విశాలాంధ్ర-శింగనమల: సామాన్యులకు మరోసారి బిగ్ షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా అమాంతంగా ఆకాశాన్నంటాయి. సామాన్యులు కొనలేక తినలేని పరిస్థితి తయారయింది, అంగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్న చందంగా సామాన్యునికి అధిక ధరలు వెంటాడుతున్నాయి, నూనె ధరలు లీటర్‌పై రూ.20-45లు, వెల్లుల్లి కిలో రూ.300 నుంచి 360లు, అల్లం కిలో రూ.100 నుంచి 150లు, ఎండుమిర్చి 200 నుంచి 240, పెసరపప్పు రూ.150, మినపప్పు రూ.135, కందిపప్పు రూ.150 నుంచి 175ల వరకు పెరిగాయి. ఉల్లి ధరలూ కేజీ 60కి తగ్గడం లేదు.నిత్యావసరాల ధరలు భారీగా పెరడంతో సామాన్యులువిలవిల్లాడుతున్నారు. రోజు కూలి 250 నుండి 300 రూపాయలు వస్తే ఏమి తెచ్చుకొని తినాలని, సామాన్యులు తహతహ లాడుతున్నారు, పండుగల పూట పాస్తులు ఉండాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు, ఎన్నికల ముందు అధిక ధరలు నియంత్రిస్తానని, హామీ లిచ్చి, అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి అమాంతంగా ధరలను పెంచేసి ప్రజల పై పెను భారం మోపుతున్నారని, పేదల నోట్లో మట్టి కొట్టి, పస్తులు పెడుతున్నారని, ప్రజలు గుసగుసలాడుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం పేదల సంక్షేమం కోరి నిత్యావసరాల ధరలు తగ్గించాలని, ప్రజలు కోరుతున్నారు.

తక్కువ ధరకే వంట నూనెలు

విశాలాంధ్ర-కూడేరు: కూడేరులో తక్కువ ధరకు వంటి నూనెలు అమ్మకం కార్యక్రమమును కూడేరు గ్రామ సర్పంచ్ మండల తెలుగుదేశం నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు అన్ని షాపుల్లో తక్కువ ధరకు వంటనూనెలు విక్రయించినట్లు తెలిపారు. పామోలిన్ రూ.110, సన్‌ఫ్లవర్ రూ.124 లకే విక్రయించడం జరుగుతుందన్నారు. ఈనెలాఖరే అన్నారు. సిఎల్‌డిటి లక్ష్మీదేవి,సర్పంచు లలితమ్మ, మండల సీనియర్ నాయకులు రామగౌని జయప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, బాటా వెంకటేశు, వెంకటేష్‌యాదవ్, చిన్నఈశ్వరయ్య, నారాయణ స్వామ్మి,ఎర్రిస్వామి,నాగభూషణం,చంద్రశివలు పాల్గొన్నారు.

తపాల సేవలు సద్వినియోగం చేసుకోండి
పోస్టుమాస్టర్ పవన్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-శింగనమల: తపాల కార్యాలయంలో ప్ర జలకు ఉపయోగపడే పలు సేవలు అందుబాటులో ఉ న్నాయని వాటిని సద్విని యోగం చేసుకోవాలని శుక్రవారం మండల కేంద్రం లోని తపాలకార్యాలయంలో డీసీడీపీ జనంలోకి మనం కార్యక్రమంలో భాగం గా పిఎల్‌ఐ, ఆర్పిఎల్‌ఐ, తదితర కార్యక్రమాల గురించిసబ్ తపాల మాస్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మేళా కార్యక్రమం నిర్వహించారు. సుకన్య, సే వింగ్స్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్, టైం డిపాజిట్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, ఎన్నారై జీఎస్, ఐపీపీబీ మొబైల్ బ్యాంకింగ్, మహిళా సమాన్ యోజన పథ కం గురించి తపాల కార్యాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వి.నాగరాజు, మైల్‌ఓవర్సీ పోస్టల్ సిబ్బంది, అబ్దుల్, నబి, బాలకృష్ణారెడ్డి, సత్యమూర్తి,దీపిక, భాగ్యలక్ష్మి, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి చేరిన వాన నీరు

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీలోకి నీరు ప్రవాహం వచ్చి కాలనీ ముంచేస్తుంది. ఆత్మకూరు పరిసర ప్రాంతాలలో 55 మీ.మీ. వర్షపాతం నమోదయింది. నల్లరేగడి నేలలో నుంచి వచ్చిన నీటి ప్రవాహంఎస్సీ కాలనీలోకి ప్రవేశించింది. ఆత్మకూరులో భారీ వర్షం వచ్చిన ప్రతిసారి ఎస్సీ కాలనీలోకి మీరు ప్రవేశించడం మామూలు అయిపోయింది. ఆత్మకూరు చెరువులు తెగి రెండున్నర దశాబ్దాల కాలం కావస్తున్న పునర్నిర్మాణానికి నోచుకోకపోవడంతో చెరువు కింది భాగంలో నివసిస్తున్న ప్రజలకు సంకటంగా మారింది. చెరువు పునర్నిర్మానంతోనే ఈ సమస్య తీరుతుందని ఇంతకుమించి ప్రత్యామ్నాయమే లేదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

డ్రై డే పాటిద్దాం.. వ్యాధుల నుండి రక్షణ పొందుదాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాల్ ఆరోగ్య ఉపకేంద్రంలోని పెద్దమ్మ గుడి వీధి లో ఫ్రైడే డ్రై డే పైన అవగాహన కల్పించి వా రానికి ఒకసారి డ్రై డే పాటించి వ్యాధుల నుండి రక్షణ పొందుదామని ప్రజలకు వైద్య సిబ్బంది సూచించారు. ప్రతి శుక్రవారం ఇంట్లోని డ్రమ్ములు పాత టైర్స్ కొబ్బరి టెంకలు మరియు పూల కుండీలు కూలర్స్ లోని నీటిని పారాబోసి ఒక గంట ఆరబెట్టి నీటిని పట్టుకోవాలని చూచించటం మరియు వాతావరణం మార్పు వల్ల వర్షాలకు దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగి చీకున్ గున్య వంటి జబ్బులు రాకుండా దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని మస్కటో కాయిల్స్ పెట్టుకోవాలని అలాగే నీళ్ళు కాంచి చల్లార్చి తాగాలని వివరించటం జరిగింది. అటెండ్ ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్, రమాదేవి, ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరిత లక్ష్మి మరియు ప్రజలు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు వితరణ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలోని అగాపే ఆశ్రమంలో శుక్రవారం డాక్టర్ దక్క బాల మద్దిలేటి, భార్య దేశికా, కుటుంబ సభ్యులు డాక్టర్ మాధురి, మానస మధుసూదన్, మనోహర్ డాక్టర్ బాల మద్దిలేటి అగాపే ఆశ్రమానికి నెలకు సరిపోయే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆశ్రమంలో ఉంటున్న వారికి అన్నదానం , బ్రెడ్లు ,పండ్లు కూడా పంచి పెట్టారు. ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా ఆయనకు ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ మల్లిఖార్జున

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక జేసి నివాసంలో శుక్రవారం టిడిపి ఎస్సీ సెల్ కొత్తపల్లి మల్లికార్జున రెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యలపై పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్ప పెద్దారెడ్డి జెసి.ప్రభాకర్ రెడ్డి 1952లో పుట్టినారు. అప్పటి నుంచి పోలీసుల సహకారంతోనే బతుకు తున్నాడులే అప్పా.2019లో పోలీస్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీరు అందుకే వణికి చస్తున్నావు, పోలీసుల సమక్షంలో దాడి అంటున్నావ్ ఒక్కటి నిరూపించు, ఐదేళ్ల జేసీ ప్రభాకర్‌రెడ్డి కష్టపడి, నష్టపోయ్యి ఓపికగానే ఉన్నాం. మాకు అందరితో పని లేదు ఒక 10, 15 మంది ఉన్నారు. జనవరి తరువాత వారిని వదిలిపెట్టేది లేదు. అప్పట్లో పొట్టి రవి అన్నను ఐదేళ్ల ఊరిలోకి రాకుండా అడ్డుకున్నావ్ అప్పుడు ఏమయ్యింది. ప్రభాకర్ రెడ్డి అన్న 2019 నుంచి ఎక్కడికి పోలేదు సింహం లాగా ఊరిలోనే ఉన్నాడు. నువ్వాలా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడేది ప్రభాకర్‌రెడ్డి అన్న ఇంటి మీదకు ఎట్లా పోతివి, అది ఆయన లేనిది చూసి ఆ రోజు ఇదే పోలీసుల దయా దాక్షిణ్యాలతో నువ్వు ఇంటి మీదకు వచ్చినావు. ఇంకా ప్రైవేట్ సైన్యం అంటున్నావ్ నువ్వు ఎంఎల్ఏ అయ్యావో ఆ రోజే ప్రైవేట్ సైన్యం మొదలయ్యింది. కాబట్టి మాకు మేము ప్రైవేట్ సైన్యం పెట్టుకున్నాం. ఒక వికలాంగుడు దాసరి కిరణ్ ని ఎత్తుకొని కొట్టినప్పుడు లేదా లాండ్ ఆర్డర్, 2019 లో ప్రభోదానంద అక్రమ కేసులు టిడిపి కార్యకర్తల పైన మన ఇచ్చినప్పుడు లేదా లా అండ్ ఆర్డర్ అని అన్నారు. ఇప్పటికైనా అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఇదిగో పలికారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి

జమ్మిచెట్టు

విశాలాంధ్ర-రాప్తాడు: దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదోరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి తరువాతి మూడు రోజుల లక్ష్మీదేవికి తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ఆలయాలలో అమ్మవారికి ఒక్కోరోజు ఒక్కో అలంకారం చేస్తారు. పదవరోజు దసరా పండుగ 'విజయదశమి' జరుపుకోవడం జరుగుతుంది. తెలుగు వారు దశరాని పది రోజులు జరుపుకుంటారు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. 'దశరా' చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా చెప్పుకుంటారు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆచారం. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయాన్ని పొందడంతో 10వ రోజు ప్రజలంతా సంతోషంగా పండగ జరుపుకుంటారు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడని... దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజంగా మారిందని ప్రతీతి. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించిందని, శివుని తేజము ముఖముగా విష్ణు తేజము బాహువులుగా బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉందంటారు. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము, హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడినది. ఈ యుద్ధములో ఆ దేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరాడి చివరకు తిరిగి మహిషి రూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము దసరా పర్వదినంగా పిలవబడిందని పురాణాలు చెబుతున్నాయి. అదే విజయదశమి పండుగ జరుపుకుంటారని నానుడి.

దసరా రాకతో..దుకాణాలు కిటకిట

విశాలాంధ్ర-కణేకల్లు టౌన్: కనేకల్ పట్టణంలో దసరా పండుగ సందర్భంగా టెంకాయలు, పువ్వులు, కూరగాయల, కిరాణా సరుకుల కోసం ప్రజలతో కిటికీటలాడింది. కణేకల్ బస్టాండ్ వద్ద సెంటర్లో ప్రజలతో ట్రాఫిక్ కొద్ది సేపు అంతరాయం ఏర్పడింది. వ్యాపార పరంగా చూసుకుంటే పెద్ద పెద్ద షాపుల్లోను ఒక రకంగా మరియు చిల్లర వ్యాపారాలకు మాత్రం నిండుగా వ్యాపారాలు జరుగుతున్నాయి, గత ఏడాది చూసుకుంటే ఈ ఏడాది వ్యాపారాలు ఒక రకంగా ఉన్నాయి. ఏది ఏమైనా కిరాణా షాపులకు సరుకులకు టెంకాయలు, పువ్వులు కూరగాయల సరకులకు మరియు బట్టల షాప్ లో మాత్రం దసరా పండుగ సందర్భంగా అన్ని చోట్లా ప్రజలతో సందడి గా కిటికీటలాడాంది.

తక్కువ ధరకే వంట నూనెలు

విశాలాంధ్ర-కూడేరు: కూడేరులో తక్కువ ధరకు వంటి నూనెలు అమ్మకం కార్యక్రమమును కూడేరు గ్రామ సర్పంచ్ మండల తెలుగుదేశం నాయకులు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు మండలంలో అన్ని షాపుల్లో తక్కువ ధరకు వంటనూనెలు విక్రయించినట్లు తెలిపారు. పామోలిన్ లీటరు రూ.110, సన్ఫవర్ ఆయిల్ లీటరు రూ.124 చొప్పున అమ్మను ఉన్నట్లు తెలిపారు. ఇది ఈనెలాఖరి వరకు అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడేరు సిఎల్‌డీటీ లక్ష్మీదేవి, కూడేరు సర్పంచు లలితమ్మ, మండల టిడిపి సీనియర్ నాయకులు రామగౌని జయ ప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, బాటా వెంకటేశు, వెంకటేష్ యాదవ్, చిన్న ఈశ్వరయ్య, నారాయణస్వామి, కటిక ఎర్రి స్వామి, నాగభూషణం చంద్ర శివ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్మానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శెట్టూరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. శుక్రవారం కనుకూరు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన 36వ సబ్ జూనియర్ టెన్నికాయిట్ ఛాంపియన్ షిప్ 2024-25 పోటీల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించిన విద్యార్థులకు అందులో గోల్డ్ మేడలిస్ట్‌గోళ్ళ మహీధర్, సిల్వర్ మెడల్ సాధించిన దీక్షిత, స్పందన, జ్యోతిక, బ్రాంజ్ మెడల్ సాధించిన సుప్రియలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామం నుంచి క్రీడలు జమ్మూ కాశ్మీర్లో క్రీడల్లో పాల్గొని విజయం సాధించినందుకు చాలా గర్వకారణమన్నారు. ఈ గ్రామంలో ఉన్నత స్థాయిలో ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు గ్రామ అభివృద్ధికి కొంత సాయం చేయాలని, అది చాలా మంచి ఉద్దేశ్యమని, అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. నేను కూడా ఎంత సంపాదించిన అందులో కొంత అభివృద్ధి కోసం, సమాజ సేవకు ఉపయోగిస్తున్నామని, ఇక మన కియా పరిశ్రమ రావడానికి ముందు మన ముఖ్యమంత్రి గొల్లపల్లికి నీళ్లు తీసుకెళ్లే పనులు 18 నెలల్లో పూర్తి చేయాలని కోరగా ఏకంగా 14 నెలల్లో పూర్తి చేసాం దాంతో నేడు కియా పరిశ్రమ వచ్చింది మన జిల్లాలో కూడా అధికారులు మంచిగా పనిచేసే వారు ఉన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సుధా, వ్యాయామ ఉపాధ్యాయుడు అమర ఆంజనేయులు, సర్పంచు త్రివేణి, వెంకటేశు, మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: విజయ దశమి ఆయుధాల పూజ సందర్భంగా అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి రూరల్ పంచాయతీలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారిశుద్ధ్య కార్మికుల పట్ల గౌరవం చూపిస్తున్నారని అన్నారు. సీనియర్ నాయకులు బండి నరసింహులు, స్టోర్‌డీలర్లు మసూద్, జూటూరు వెంకటేష్, గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, జూటూరు శేఖర్, టిడిపి నాయకులు అన్వర్, నగేష్ చిట్రా నారాయణస్వామి, బి. శ్రీనివాసులు, పలమాసి తిరుపాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-శెట్టూరు: కళ్యాణదుర్గ నియోజకవర్గం ప్రజల మధ్యలో ఉండడం తన అదృష్టమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కనుకూరు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం హాజరయ్యారు. లండన్‌లోని ప్రఖ్యాతి గాంచిన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మ్యూజియంలో మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అందుకున్నందుకు లాయర్ శేషాద్రి, గ్రామస్థులు దుర్గామాత సన్నిధిలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశమైన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన అజెండాగా పని చేస్తానన్నారు. పండ్లతోటల పెంపకం కోసం 3,500 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందన్నారు.ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో నియోజవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పై ప్రణాళిక రూపొందిస్తానని, ప్రభుత్వం ఇచ్చిన అన్ని సంక్షేమ పథకం కూడా అమలు పరస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు వెంకటేష్, మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి,జెడ్పిటిసి గురుప్రసాద్, నగేష్‌యాదవ్, మండలంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలించిన సీఐ వెంకటరమణ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో శుక్రవారం సీఐ వెంకటరమణ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లేకుండా అన్ని సక్రమంగా ఉండాయని సంతృప్తి వ్యక్తం చేచారు. కర్ణాటక మద్యం, మట్కా, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాల పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, గంగన్న, నాగేష్, నాగరాజ్ మరి సిబ్బంది పాల్గొన్నారు.

జీ తెలుగులో ప్రతిష్టాత్మక కుటుంబం అవార్డ్స్ నేడే

విశాలాంధ్ర-అనంతపురం: ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12వ తేది సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసరమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి-లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదల్కైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుందన్నారు. ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారన్నారు. యాక్షన్ ప్రియుల కోసం ల్కొల్లో గగన్ రౌడీలతో చేసే ఫైట్ సీక్వెన్స్ ఆసక్తికరంగా సాగుతుందన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఆయుధ పూజ

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ వాహనాలకు పూలమాలలతో ముస్తాబు చేసి ఆయుధపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్‌మియా, చైర్పర్సన్ వన్నూర్‌బీ, డి.ఈ.ఈ.హేమచంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాష, ఏ.ఈ.రవికుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యం.కె చౌదరి, చికెన్ శీనా, వైసీపీ యువ నాయకులు షఫీ,టీడీపీ నాయకులు ఎర్రగుడి రమేష్, లక్ష్మణ్ చౌదరి, ఆర్.యస్ రాజా, మునిసిపల్ అధికారులు, ఆఫీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వర్కర్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రాంనగర్‌లో ఉడుముల రంగా (45) అప్పుల బాధ తాళలేక ఇంట్లోనే చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలకు వెళితే... మృతుడు ఉడుముల రంగా మగ్గం నేర్చుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కరోనా సమయం నుంచి నేటి వరకు నేసిన చీరలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు ముడి సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరగడంతో, చేసేది లేక చీరలను నేస్తూ వచ్చాడు? కానీ నేసిన చీరకు సరైన ధర రాకపోవడంతో మనోవేదనకు గురయ్యాడు.ముడి సరుకులకు నిర్ణీత ధర లేకపోవడంతో తగ్గడం, ఎక్కడంలాంటి ఘటనలు చేసుకోవడంతో నేసిన చీరకు గిట్టుబాటు ధర వచ్చేది కాదు అని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ పోషణకు పిల్లల చదువులకు ముడి సరుకులకు అధికంగా అప్పులు చేయడం జరిగింది. మరి ఆ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తరచూ మనోవేదనకు ఈ క్రమంలోనే ఇంటిలో మగ్గం వద్దనే ఫ్యాన్కు ఉరివేసుకొని శుక్రవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం లేవగానే భర్త ఉరికి వేలాడుతూ కనిపించడంతో భార్యతో పాటు కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించారు. దాదాపు 5 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు బంధువులు, స్థానికులు తెలుపుతున్నారు. తదుపరి చుట్టుపక్కల వారు వచ్చి మృతదేహాన్ని కిందకు దించారు. అప్పటికే ప్రాణం వెళ్లిపోయిందని, చివరకు టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి మృతుని భార్య ఉడుముల రేవతి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి, సవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.. మృతునికి భార్య ఉడుముల రేవతితో పాటు కుమార్తె పావని కుమారుడు జస్వంత్ ఉన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

రంగా కుటుంబానికి అండగా ఉంటాం-టీడీపీ నాయకులు

పట్టణములోని 39వ వార్డు రాంనగర్ లో నివసిస్తున్న చేనేత కార్మికుడు ఉడుముల రంగా చేనేత మగ్గంపై పెట్టిన పెట్టుబడి అప్పులను సకాలంలో చెల్లించలేక ఋణ ఒత్తిడితో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని టిడిపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్య చేసుకున్న రంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆత్మహత్య చేసుకున్న ఉడుముల రంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఎన్డీఏ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న రంగా కుటుంబానికి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ నాయకులు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ రాళ్లపల్లి షరీఫ్, నాయకులు అత్తర్ రహీం భాష తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరం: 39వ వార్డుకు చెందిన చేనేత కార్మికుడు ఉడుముల రంగ అప్పుల బాధ భరించలేక చేనేత మగ్గానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.విషయం తెలిసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యా లయ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు బండారు ఆదినారాయణ,జింకా చంద్రశేఖర్ ల ద్వారా హరీష్ బాబు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.

చెడుపై ఎల్లప్పుడూ మంచిదే విజయం

విశాలాంధ్ర-పెనుకొండ: చెడుపై మంచి విజయానికి సూచికగా జరుపుకుంటున్న దసరా పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, నియోజక వర్గ వాసులకు, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు రాష్ట్ర బీసీ, సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చెడుకు దూరంగా, మంచిగా దగ్గరగా జీవించాలని విజయదశమి సూచిస్తోందన్నారు. సత్యం, ధర్మం, నైతిక విలువలు అనే పునాదులపై భారతీయ సమాజం నిర్మించ బడిందన్నారు. ముఖ్యంగా యువత విజయదశమి పండగ ప్రాశస్త్యాన్ని అర్థం చేసుకుని తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలని అభిలషించారు. కనక దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రంతో పాటు జిల్లా, నియోజక వర్గ వాసులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

హల్లికేరాలో తవ్విన బోర్ బావిలో సమృద్ధిగా నీళ్ళు

విశాలాంధ్ర-అగళి: మండలంలోని హల్లికేర గ్రామంలో తవ్విన బోరు బావిలో సమృద్ధిగా నీరు వద్దాయని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పే స్వామి ఆదేశాల మేరకు మండల జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, ముత్తేపల్లి రాజగోపాల్, హల్లికేరా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం బోరుకు పూజ చేసి డ్రిల్లింగ్ చేశారు. దీంతో సమృద్ధిగా నీళ్ళు పడడంతో గ్రామస్తులు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హల్లికేరా గ్రామంలో నీటి సమస్య ఉందని మండల టిడిపి నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకెళ్లడంతో నీటి సమస్య తీర్చడానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి చొరవ చూపి బోర్ బావిని తవించారని దీంతో గ్రామంలో తాగు నీటి సమస్య తీరనుందని పేర్కొన్నారు.

ముళ్ల పొదలు తొలగింపు

విశాలాంధ్ర-బుక్కపట్నం: పంచాయతీ కేంద్రంలో ప్రధాన రహదారులతో పాటు, గోరంట్ల పల్లి రోడ్డు కు ఇరువైపులా లో ఉన్న ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను శుక్రవారం సర్పంచ్ నాగలక్ష్మి రాజు ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో తొలగించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక శివాలయం నుంచి గోరంట్ల పల్లి వెళ్లే రహదారి ఇరువైపులా ముల్ల పొదలు పెరిగి, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో ముళ్ల పొదలను తొలగించామని, గ్రామంలో కూడా స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా వీధులలో పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించమని తెలిపారు. అమ్మ ప్రజలు కూడా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చండీ యాగంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో మునుపెన్నడూ లేని విధంగా ఆలయ ధర్మకర్త పట్టా పురుషోత్తమ రెడ్డి, ఉమాదేవి దంపతులు శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి శుక్రవారం మొదటిసారిగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దిద్దుకుంటా శ్రీధర్ రెడ్డిని వేద పండితుల మధ్య పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే యాగం లో పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకు కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-నల్లచెరువు: మండల పరిధిలోని జోగన్నపేట సర్పంచు శ్రీనాథ్ రెడ్డి సోదరుడు విశ్వనాథ్ రెడ్డి బొమ్మిరెడ్డి పల్లిలో పొలంలో పాము కాటుతో మృతి చెందిన విషయం విధితమే. శుక్రవారం మృతుని అంతక్రియలు బొమ్మిరెడ్డి పల్లెలో నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి మృతుని స్వగ్రామంకు చేరుకొని బౌతిక కాయంకు పూలమాలలు వేసి నివాళులుర్పించారు. వారి కుటుంబానికీ ప్రగాఢసానుభూతి తెలిపారు. అప్పుడే నూరేళ్లు నిండిపోయాయ లే బిడ్డా అంటూ తల్లి తండ్రులు.అప్పుడే విడిచి పోయావా అంటూ తన భార్య రోదన తీరు అందరిని కలిచి వేసింది. అందరిని ఆప్యాయంగా. అభిమానంతో ఎల్లపుడు చిరునవ్వుతో పలకరించె విశ్వనాథ్ రెడ్డి విగతజీవిలా ఉండటంతో గ్రామస్తులు తో పాటు స్నేహితులు.బంధువులు కన్నీటి పర్యంత్రం అయ్యారు. నివాళులుర్పించిన వారిలో ఎంపీపీ రమణ రెడ్డి, వైస్ఎంపీపీ నారాయణ స్వామి, జయ చంద్రరెడ్డి, పార్టీ నాయకలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దుద్దుకుంట

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని చౌటకుంటపల్లి గ్రామానికి చెందిన పెద్దన్న కుమారుడు సురేష్ ఇటీవల గుండె పోటు తో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి పార్టీ అండగా వుంటుందన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు రాజారెడ్డి, కేశవరెడ్డి, క్రిష్ణా రెడ్డి,వినోద్, విశ్వనాథ రెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టులే సమాజ రక్షకులు..

విశాలాంధ్ర-హిందూపురం: దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద దేవాలయంగా శిల్పకళలకు రూపం దాల్చిన లేపాక్షి దేవాలయం అభివృద్ధిలో ప్రచారంలో జర్నలిస్టులే కీలక పాత్ర అని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం పేర్కొన్నారు. ప్రపంచ పుణ్యక్షేత్రాలలో లేపాక్ష శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ హిందూపురం లేపాక్షి చిలమత్తూరు విలేకర్లకు శుక్రవారం శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ని దర్శనానికి విచ్చేయాలని తెలిపారు. కనీ విని ఎరుగని రీతిలో ఆలయంలో స్వామివారిని చూడ ముచ్చటగా అలంకరించారు. దైవ దర్శనానికి వచ్చిన వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా, అన్న ప్రసాదం నీళ్లు రమా నంద స్వామి దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. ఎన్నో ఏళ్ల నుండి ఇటువంటి అలంకారం చూడలేదని స్వామి వారిని దర్శించుకున్న వారు పత్రిక విలేకరులకు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్గా రమానంద స్వామి బాధ్యతలు తీసుకున్న అనంతరం భక్తి శ్రద్ధలతో తన పనులన్నిటిని వదిలి స్వామివారికి అంకితమైన ఆలయ కమిటీ చైర్మన్ పరమానంద స్వామిని విలేకరులు అభిమానించారు. రమానంద స్వామి పత్రిక సోదరులకు దసరా కానుక అందజేశారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న షబ్బీర్ కు ఆలయ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు.

ఒంటరి మహిళా హత్య కేసులో నిందుతుడి అరెస్టు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఒంటరి మహిళ హత్య కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పుట్టపర్తి కదిరి డిఎస్పీలు విజయ్ కుమార్ శివన్నారాయణస్వామి లతో కలసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఆమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామ సమీపంలోని ఏ ఎస్ఐ క్రిష్ణమూర్తికి చెందిన మామిడితోటలో తోటమాలిగా పని చేయుచున్న పెనుకొండ టౌన్ కి చెందిన బోయ రామలక్ష్మి భర్త: లేట్ నాగభూషణం అను ఆమెను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా ముఖముపైన, నుదిటిపైన మరియు ముక్కు పైన కొట్టి తీవ్రరక్తగాయలు కలుగజేసి తన ఇంటిలో మంచంపైన పడి చనిపోయినది అని మృతురాలు కొడుకు అయిన పురుషోత్తం 08.10.2024 వతేదీ నాడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమడగూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది.ధర్యాప్తు ప్రారంబించినపుడు ఈ కేసు లో నేరస్థలములో ఎలాంటి ఆధారాలు లభించలేదు అలాగే మృతురాలి బంధువులు గాని ఫిర్యాదుధారుడు గాని ఎవరిపినా కూడా అనుమానం వ్యక్తం చేయలేదు . మృతురాలు మరియు నిందితుడు అంజి ఇద్దరు ఒకరినొకరు పరిచయస్తులు ,అయితే నిందితుడు అంజి ఏ ఎస్ ఐ క్రిష్ణమూర్తి మామిడితోటలో పని చేస్తూ ఉండేవాడు. అతనిని అక్కడ పనిచేయకుండా మాన్పించి మృతురాలు రామలక్ష్మి తాను పనిలో చేరిందని ఆమె మీద కక్ష పెంచుకొన్నాడు . అది మనసులో పెట్టుకొని ముద్దాయి మృతురాలిని చంపేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉండేవాడు . 06.10.2024 రాత్రి సుమారు 8:00 గంటల ప్రాంతంలో మృతురాలు నిందితుడికి ఫోన్ చేసి మధ్యం తాగాలని ఉంది తీసుకొని రా అని చెప్పగా నిందితుడు ఇదే అవకాశం అనుకోని మద్యం తెసుకొని తోట వద్దకు వచ్చి ఒకసారి ఇద్దరు కలసి మద్యం సేవించారు ,తరువాత ముదాయి మృతురాలిని ఇస్టం వచ్చినట్లు కొట్టి తిట్టినాడు. తిరిగి ఇద్దరు కలసి కూర్చొని మద్యం తాగుదామని ముద్దాయి మందులో నీళ్ళు కలుపమని మృతురాలికి చెప్పగా, మృతురాలు మందు గ్లాసులో నీల్లకు బదులు తన యూరిన్ కలిపేది చూసి, ముద్దాయి మృతురాలితో గొడవ పెట్టుకొని, మరియు గతం లో ఉన్న పాత కక్షలు మనసులో పెట్టుకొని, ముద్దాయి చెలిక పారాతో మృతురాలును నుదిటి పైన మరియు ముక్కు పైన కొట్టి తీవ్ర రక్తగాయలు కలుగజేసి మృతురాలును రేకుల షెడ్ లో ఉన్న మంచంపైన పడవేసి అక్కడికక్కడే చంపివేసినాడు.ముద్దాయిని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శ్రీమతి ఎ.సునీత, ఎస్ఐ వెంకట నారాయణ, ఎస్బి సిబ్బందిని అభినందించడంతో పాటు సిబ్బంది విజయ్ కుమార్ సూర్యనారాయణ, జబీవుల్ల రవి లకు నగదు రివార్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో ఎస్పీతో పాటు డిఎస్పీలు విజయ్ కుమార్, శివన్నారాయణ స్వామి, సి ఐ సునీత, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, అమడుగు ఎస్ఐ వెంకటనారాయణ, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి దేవాలయంలో మహాచండీ హెూమం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం ఆధ్వర్యంలో మహా చండీ హెూమం ఆయుధాల పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో లేపాక్షి దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి దినాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి సుప్రభాతసేవ, సప్తశతి పారాయణం. రుద్రాభిషేకం, చక్రార్చన విశేష పూజా అలంకరణలు. నీరాజం, అష్టవధానసేవ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి. గ్రామ పెద్దలు. భక్తులు పాల్గొన్నారు.

హిందూపురం: ప్రపంచంలో పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన లేపాక్షి మండలంలోని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం బ్రహ్మానందస్వామి, శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా 9వ రోజు శ్రీ దుర్గా దేవి అమ్మ వారు శ్రీ మహచండి అలంకరణలో ప్రత్యేక పూలతో అలంకరణ, పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా అన్నసమర్పణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు శరన్నవరాత్రులలో భాగంగా హాజరై తీర్థ ప్రసాదాలు పండుకున్నారు. లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ బ్రహ్మానంద స్వామి మాట్లాడుతూ పెద్దల సహకారం, మీడియా మిత్రుల సహకారం ఉన్నంతవరకూ స్వామివారి సేవ చేయడానికి వెనుకాడనని తెలిపారు. లేపాక్షి ఆలయంలో ఇంత ఘనంగా శరన్నవరాత్రుల పూజ కార్యక్రమాలు స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించి నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ రమానందన్ గారికి శ్రీ మహచండి అమ్మ వారి అలంకరణ చూసి ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటరత్నం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మున్సిపాలిటీలో డివిజన్-1కు నూతన శానిటరీ ఇన్స్పెక్టర్గా ఎస్ వెంకటరత్నం పదవీ బాధ్యతను స్వీకరించారు. వీరు తాడిపత్రిలో ఇన్స్పెక్టర్గా విధులు కొనసాగిస్తు ధర్మవరం మున్సిపాలిటీకి బదిలీగా వచ్చా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్-1 ఒకటిలో గుడిసెట్ట్ కొట్టాలా, శాంతినగర్, చంద్రబాబునగర్, శారద నగర్, తిక్క స్వామి నగర్, కేశవ నగర్, సంజయ్ నగర్, శివానగర్, గుడ్డి బావి వీధి (1-9 రెవెన్యూ వార్డులు) లలో పరిశుభ్రత పట్ల తాను కృషి చేస్తారని తెలిపారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని, సూచించిన చోట మాత్రమే వేయాలని తెలిపారు. అంతేకాకుండా వార్డులలో చెత్త వాహనాలు వస్తాయని, అందులో కూడా చెత్తను వేయాలని తెలిపారు. తదుపరి శానిటరీ ఇన్స్పెక్టర్కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీరామ్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరాములు నూతన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత స్వయంగా వెంకటాపురం కు వెళ్లి పరిటాల శ్రీరాముని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి తమ సహాయ సహకారాలను అందించాలని కమిషనర్ పరిటాల శ్రీరాములు కోరారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు హామీ ఇచ్చారు.

సీఎంను కలిసిన జౌళి అల్లాబకాష్

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జౌళి అల్లాబకాష్ రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయంలో కలిసారు. శుక్రవారం అయన విశాలాంధ్ర ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు. హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తాను గుండెకు శస్త్ర చికిత్సలు చేయించుకున్నట్లు చెప్పారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి అందజేసిన సిఫార్సు పత్రం మేరకు నా వైద్య ఖర్చుల కొరకు రూ. 2.90 లక్షలు, అలాగే చింతమానుపల్లికి చెందిన బోయపాటి లక్ష్మిపతి నాయుడు కి రూ. 2 లక్షలు వైద్య ఖర్చుల బిల్లులు మంజూరు చేయాలని ముఖ్య మంత్రి సహాయనిధికి ధరఖాస్తును అధినేత చంద్రబాబుకు అందజేసినట్లు తెలిపారు. తమ దరఖాస్తులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ చాలా ఏళ్లుగా పార్టీ కోసం చేశావు, ఆరోగ్యాన్ని బాగా కాపాడుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు సూచించారన్నారు. జౌళి అల్లాబకాష్ వెంట ఆయన తనయుడు జౌళి మహ్మద్ జావెద్ అధినేత చంద్రబాబును కలిసారు.

హెూటల్ యజమానులకు అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియా పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 44 రోడ్డుకి ఇరువైపులా గుట్టూర్ నుండి హరిపురం వరకు ఉన్న హెూటల్స్ మరియు టీ స్టాల్, పార్కింగ్ సెంటర్స్ వాళ్ళకి సిసి కెమె రాలు మరియు లైటింగ్ఏర్పాటు చేసుకోవాలని, మరియు రోడ్డుకి అడ్డంగా వాహనాలు నిలుపుకున్న జరిమానా విధించడం జరుగు తుంది, అని మరియు హెూటల్స్ నందు మద్యం సేవించడం చేయ కుండా చూడాలని ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలని హెూటల్ యజమానులకు శక్ర వారం కియా పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ రాజేష్ ఏర్పాటు చేశారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర-అగళి : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జడ్పిటిసి అనంతరాజు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఆగళిలో పెట్రల్ బాంక్‌లో జడ్పీటీసీ బీ.అనంతరాజు కుటుంబసభ్యులు ఆయుధపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ ఉమేష్, సోదరులు శ్రీనివాస్ ఆచార్ బంగారు దుకాణాల్లో పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్, మాజీ మండల అధ్యక్షులు తిమ్మప్ప, నాయకులు న్యాయవాది రంగనాథ్, ఈరన్న, మంజునాథ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామగిరి: స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామగిరి మండలం వెంకటాపురంలో కొలువైన శ్రీ యల్లమ్మ అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు కలసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

భక్తుల సందడిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కొత్తపేటలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు 9వ రోజు లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, ట్రస్ట్ సభ్యులు మెటికల కుల్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుత్తి రామాంజనేయులు, నాగప్ప, సాగా సురేష్ తదితరులు పాల్గొన్నారు. రామ్ నగర్ లోని శ్రీ చౌడేశ్వరీ దేవి కట్టవద్ద గల శ్రీ చౌడేశ్వరీ దేవి ఘనంగా దసరా శరన్నవరాత్రుల వేడుకలు జరుపుకున్నారు. 9వ రోజు అమ్మవారు రాజా రాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అధ్యక్షులు రామకృష్ణ, పూజారి గంగా ప్రసాద్, బాలు పెద్ద వెంకటేష్ రంగయ్య వరదరాజులు, మారుతి కుమార్, చింత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.గాంధీనగర్ లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో 33 వ శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అమ్మవారు 9వ రోజున మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగం ఆదినారాయణ, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి, కోశాధికారి లక్ష్మీ నరసింహులు, తదితర కమిటీ సభ్యులు భక్తాదులు పాల్గొన్నారు.కెవిటీవీధిలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 9వరోజున అమ్మవారు దుర్గాదేవి అలంకరణ లో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరి రమణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా కార్యదర్శి తబ్జుల శ్రీనివాసులు, ఆలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్ తో పాటు అనుబంధ సంఘం ఆర్యవైశ్యులు, భక్తాదులో పాల్గొన్నారు. పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ ,కోశాధికారి వెంకటేశులు, (చిట్టి) తదితర సభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల 41 వ మహెూత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 9వ రోజున అమ్మవారు దుర్గాదేవి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం పట్టణంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.లక్ష్మీ నగర్- రాజేంద్రనగర్ లో గల శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో 9వ రోజున అమ్మవారు మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.కొత్తపేటలో గల టీచర్స్ కాలనీలో శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలు ఆలయ కమిటీ, ఆధ్వర్యంలో 9వ రోజు అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తాదుల కు దర్శనం ఇచ్చారు.పట్టణంలోని సాలే వీధిలో గల పుట్లమాంబ దేవి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారు దేవి 9వ రోజు దుర్గాదేవి అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గిర్రాజు ప్రసాద్, గిర్రాజు నగేష్, కోటమ్ రవి తదితరులు పాల్గొన్నారు. శివానగర్, కేశవ నగర్ లలో వెలసిన శ్రీ విజయ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవ రాత్రుల మహెూత్సవ వేడుకలు లో భాగంగా అమ్మవారు భాగంగా 9వ రోజు మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.. బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శరణ్య రాత్రుల మహెూత్సవ వేడుకలు ఈవో వెంకటేశులు, భక్తాదులు, అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారు 9వ రోజున శ్రీకృష్ణ అవతారం అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలు జగ్గా వంశీయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, భక్తాదులు నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. 9వ రోజున అమ్మవారు మహిషాసుర మర్దిని దేవి అలంకరణ గావించి, భక్తతులకు దర్శనమిచ్చారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, అక్టోబర్ 2024

స్నేహమంటే ఇదేరా..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం చెర్లోపల్లి కాలనీలో అన్వర్ అనే వ్యక్తి ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు. వీరికి పదవ తరగతి 1988-89 బ్యాచ్‌కి చెందిన మిత్రులలో ఒకరైన ఆటో అన్వర్ కుమార్తె అయిన సుమయ్యకు ఎంబీబీఎస్ నెల్లూరు ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించినందుకు శుక్రవారం స్నేహితులందరూ కలిసి ఆమెను అభినందిస్తూ,ఘనంగా సత్కరించి ఆమె చదువు కొరకై రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. సుమయ్య ఈమె ఏడో తరగతి వరకు ఆదర్శ హై స్కూల్‌లో తెలుగు మీడియం చదివింది. తర్వాత ఎనిమిదో తరగతి కేంద్ర విద్యాలయంలో ఒక మిత్రుని సహాయంతో సీటు పొందగలిగింది. అక్కడ కేంద్ర ప్రభుత్వ పాఠ్యాంశాలు తెలుగు మీడియం నుండి వచ్చిన అమ్మాయి ఇంగ్లీష్ మీడియం లో చదవాలంటే ఎంత కష్టపడాలో మనం అర్థం చేసుకోవాలి, సెంట్రల్ స్కూల్లో తోటి విద్యార్థులు ఆమెకు ఇంగ్లీష్ సరిగ్గా రాదని హేళన చేసినప్పటికీ ఆమె తప్పుగా భావించకుండా, పట్టుదలతో ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించి టెన్త్ క్లాస్ లో స్కూల్ ఫస్ట్ నిలచి అప్పటి కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రాన్ని పొందింది. అప్పటినుండి ఆమె తిరిగి చూడకుండా చదువునే నమ్ముకుని ఇంటర్మీడియట్ మంచి మార్కులతో పూర్తిచేసుకుని, సెంట్రల్ స్కూల్లో తోటి విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో ఎన్నో మన్ననలు పొందింది.తన కూతురి యొక్క పట్టుదలను చదవాలని కోరికను మంచి ఉన్నతమైన స్థానాన్ని ఉండాలని ఆశించిన సుమయ్యకు డాక్టర్ కావాలని ఆమె కోరిక మేరకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత హైదరాబాదులో నీట్ కోచింగ్ కు పంపాలని నిర్ణయించుకొని ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న అన్వర్ కుటుంబం అప్పుచేసి తన కూతుర్ని నీట్ కోచింగ్‌కు హైదరాబాద్ పంపారు. వెంటనే పది రోజులకే దురదృష్టవశాత్తు ఆమె ఆరోగ్యం సహకరించక అనారోగ్యం గురి కావడం జరిగినది, అప్పుడే కరోనా ప్రారంభం కావడం వలన తిరిగి గుత్తికి వచ్చేసింది. కోచింగ్ సెంటర్లు కట్టిన డబ్బు మాత్రం తిరిగి రాలేదు. తన తల్లిదండ్రులు అప్పుచేసి తన కోచింగ్ పంపించినప్పటికీ తన ఆరోగ్యం సహకరించక ఇంటికి తిరిగి వచ్చినందుకు చాలా దుఃఖించి ఎలాగైనా సరే పట్టుదలతో తను డాక్టర్ కావాలని రెండు సంవత్సరాలు కష్టపడి నోట్స్ ప్రిపేర్ చేసుకొని రోజుకి 13 గంటలు కష్టపడి చదివి ఇలా విజయం సాధించింది.తెలుగు మీడియం వచ్చిన అమ్మాయి ఇంగ్లీష్ మీడియం లో చదివి నీట్ ఎగ్జామ్‌లో సెలెక్ట్ కావడం అన్నది మామూలు విషయం కాదు. కృషి, పట్టుదల లక్ష్యం కొరకు దీక్షల ప్రయత్నిస్తే ఎవరైనాసరే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్వర్ కుమార్తె సుమయ్య నిరూపించింది.అనంతరం ఆర్థిక సాయం చేసిన స్నేహితులను అన్వర్ కుటుంబం కృతజ్ఞత తెలిపారు.అలాగే స్నేహితుడి కుటుంబానికి సహాయం చేసి ఆదుకున్న స్నేహితులను స్నేహమంటే ఇదేరా అంటూ పలువురు అభినందించారు.

వృత్తివిద్య కోర్సులతో స్వయం ఉపాధి

విశాలాంధ్ర-యాడికి: అనంతపురం జిల్లా విశాలాంధ్ర యాడికి జిల్లా పరిషత్ హైస్కూల్ యాడికి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాలలో 2019 నుండి 9,10 తరగతి విద్యార్థులకు ఒకేషనల్ విద్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగం గా వృత్తి విద్యను అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టులతోపాటు వృత్తి విద్యను విద్యార్థులు నేర్చుకోవటం ద్వారా సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకు ఎంతో దోహదపడుతుంది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాక్టికల్ అనుభవాన్ని తెలుసుకోవడం ద్వారా ఈ పరికరాల పనితీరు వాటికి ఎదురయ్యే సమ స్యలను పరిష్కారాలను నేర్చుకోవడం ద్వారా సులభతరంగా ఉద్యోగాలను సాధించవచ్చు. పారి శ్రామికవేత్తలుగా ఎదగ గలరని వివరించారు. స్థానిక ఏవన్ స్టాండర్డ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్, శ్రీకాంత్ మొబైల్స్,మారుతిమొబైల్స్, నారాయణ ఎలక్ట్రికల్స్, లక్కీ ఎలక్ట్రానిక్స్,వర్షాఎంటర్ప్రైజెస్,ఎస్‌జిసి మొబైల్స్, ఇలాహి ఎలక్ట్రికల్స్, కాసిం ఎలక్ట్రికల్స్, ఓం సాయి మొబైల్స్, రెయిన్బో నెట్ కెఫే, కంబయ్య వుడ్ ఫ్యాక్టరీ, బైక్ సర్వీసెస్ పాయింట్ మరియు వెల్డింగ్ వర్క్స్ నందు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎ.నాగన్న మాట్లాడుతూ పాఠశాలలో 2 ఒకేషనల్ విద్యలు ప్రభుత్వం వారు నియమించినందుకు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేశారు. పాఠశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ విద్యను వి.వెంకటలక్ష్మి బోధిస్తుండగా, అప్పారెల్ అండ్ మేడ్అప్స్‌ని బి.సౌజన్య రాణి బోధిస్తున్నారని హెడ్మాస్టర్ తెలిపారు.

స్వామి వార్లను దర్శించుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రమైన నార్పలలోని వెంకటేశ్వరస్వామి, తిక్క స్వామి ఆలయాలను శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామి రెడ్డి సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చక్ర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని వెంకటేశ్వర స్వామి రథం లాగారు. నార్పలకు వచ్చిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజలందరూ అతివృష్టి అనావృష్టి నుండి సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ శ్రీరాములు, వైసీపీ నాయకులు బొందలవాడ రంగయ్య, జయరాం రెడ్డి, నడిమి దొడ్డి మునిరెడ్డి, తుంపెర పక్కిరెడ్డి, ముచ్చుకుంటపల్లి నారాయణరెడ్డి, మంగపట్నం సంజీవరెడ్డి, గూగూడు శివశంకర్ రెడ్డి, గంగనపల్లి రమణ, భాస్కర్ నాయుడు గొల్ల సుధాకర్, గవ్వల సుబ్బయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రాంనగర్‌లో ఉడుముల రంగా (45) అప్పుల బాధ తాళలేక ఇంట్లోనే చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలకు వెళితే... మృతుడు ఉడుముల రంగా మగ్గం నేర్చుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కరోనా సమయం నుంచి నేటి వరకు నేసిన చీరలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు ముడి సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరగడంతో, చేసేది లేక చీరలను నేస్తూ వచ్చాడు? కానీ నేసిన చీరకు సరైన ధర రాకపోవడంతో మనోవేదనకు గురయ్యాడు.ముడి సరుకులకు నిర్ణీత ధర లేకపోవడంతో తగ్గడం, ఎక్కడంలాంటి ఘటనలు చేసుకోవడంతో నేసిన చీరకు గిట్టుబాటు ధర వచ్చేది కాదు అని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ పోషణకు పిల్లల చదువులకు ముడి సరుకులకు అధికంగా అప్పులు చేయడం జరిగింది. మరి ఆ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తరచూ మనోవేదనకు ఈ క్రమంలోనే ఇంటిలో మగ్గం వద్దనే ఫ్యాన్కు ఉరివేసుకొని శుక్రవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం లేవగానే భర్త ఊరికి వేలాడుతూ కనిపించడంతో భార్యతో పాటు కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించారు. దాదాపు 5 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు బంధువులు, స్థానికులు తెలుపుతున్నారు. తదుపరి చుట్టుపక్కల వారు వచ్చి మృతదేహాన్ని కిందకు దించారు. అప్పటికే ప్రాణం వెళ్లిపోయిందని, చివరకు టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి మృతుని భార్య ఉడుముల రేవతి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి, సవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.. మృతునికి భార్య ఉడుముల రేవతితో పాటు కుమార్తె పావని కుమారుడు జస్వంత్ ఉన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

రంగా కుటుంబానికి అండగా ఉంటాం-టీడీపీ నాయకులు

పట్టణములోని 39వ వార్డు రాంనగర్ లో నివసిస్తున్న చేనేత కార్మికుడు ఉడుముల రంగా చేనేత మగ్గంపై పెట్టిన పెట్టుబడి అప్పులను సకాలంలో చెల్లించలేక ఋణ ఒత్తిడితో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని టిడిపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్య చేసుకున్న రంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆత్మహత్య చేసుకున్న ఉడుముల రంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఎన్డీఏ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న రంగా కుటుంబానికి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ నాయకులు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ రాళ్లపల్లి షరీఫ్, నాయకులు అత్తర్ రహీం భాష తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు రంగా కుటుంబానికి ఆర్థికసాయం

ధర్మవరంలో 39వ వార్డుకు చెందిన చేనేత కార్మికుడు ఉడుముల రంగ అప్పుల బాధ భరించలేక చేనేత మగ్గానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.విషయం తెలిసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయఇంచార్జ్ హరీష్‌బాబు ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు బండారు ఆదినారాయణ,జింకా చంద్రశేఖర్‌ల ద్వారా హరీష్ బాబు రూ.10 వేల ఆర్థిక సాయం అందచేశారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు సాకే. ఓబిలేసు,నాగభూషణ, మంజునాథ్, పల్లా నవీన్, రాజేంద్ర, రాజు పాల్గొన్నారు.

పలు రూపాల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవార్లు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో తొమ్మిదవరోజు అమ్మవారు మహిషాసుర మర్దినీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. సాలే వీధిలో గల అంబా భవాని దేవాలయంలో 9వ రోజు అమ్మవారు ధనలక్ష్మి దేవి అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ నిర్వహణ స్వకుల సాలే సమాజము, స్వకుల సాలే మహిళా మండలి, అంబా భవాని దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.పట్టణములోని యాదవ వీధిలో గల గాయత్రీ దేవాలయంలో 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్దిని దేవి అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకలు దాతలు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక సంక్షేమ సంఘం, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, వేద మాత గాయత్రీ దేవి ఆలయ కమిటీ వారు నిర్వహించారు.

శ్రీరాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన శ్రీగిరీ మహేశ్వరి

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని చంద్రగిరి గ్రామం నందు శ్రీగిరీ మహేశ్వరి శక్తిపీఠంలో వెలసిన మహేశ్వరి దేవిని శుక్రవారం రాజరాజేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు శ్రీగిరి పీఠాధిపతి దేవేంద్ర స్వామి నవరాత్రులలో భాగంగా 9వ రోజు మహేశ్వరి దేవిని రాజరాజేశ్వరి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు , గణపతి హెూమం, పుష్పాలంకరణ చండీ హెూమం, పుష్పాలంకరణ, వివిధ రూపాలలో అమ్మవారు విశేష పూజలు అందుకుని భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు, పీఠంలో విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నప్రసాద్ వినియోగం చేశామని శ్రీగిరి పీఠాధిపతి వ్యవస్థాపకులు దేవేంద్ర స్వామి తెలిపారు.

ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా విజయదశమి పండుగ సందర్భంగా దుర్గాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. కొత్త చెరువులో షోరూంలో షాపులు దుకాణదారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పెద్దమ్మ స్వామి ఆలయంలో, కొత్తచెరువు అమ్మవారి ఆలయంలో, గత 8 రోజులుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఒక్కొక్క రోజు ఒక అలంకరణలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. ఆలయాలు భక్తుల సందడితో కిక్కిరిశాయి. శనివారం మధ్యాహ్నం నుండి పెద్దమ్మ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు.

లేపాక్షి ఆలయంలో చైర్మన్ బ్రహ్మానంద స్వామి పూజలు

విశాలాంధ్ర-హిందూపురం: ప్రపంచంలో పుణ్యక్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన లేపాక్షి మండలంలోని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం బ్రహ్మానందస్వామి, శ్రీదుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవ రాత్రుల్లో భాగంగా 9వ రోజు శ్రీదుర్గాదేవి అమ్మ వారు శ్రీ మహ చండి అలంకరణలో ప్రత్యేక పూలతో అలంకరణ, పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా అన్నసమర్పణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు శరన్నవరాత్రులలో భాగంగా హాజరై తీర్థ ప్రసాదాలు పందుకున్నారు. లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ బ్రహ్మానంద స్వామి మాట్లాడుతూ పెద్దల సహకారం, మీడియా మిత్రుల సహకారం ఉన్నంతవరకూ స్వామివారి సేవ చేయడానికి వెనుకాడనని తెలిపారు. లేపాక్షి ఆలయంలో ఇంత ఘనంగా శరన్నవరాత్రుల పూజ కార్యక్రమాలు స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించి నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ రమానందన్ గారికి శ్రీ మహచండి అమ్మ వారి అలంకరణ చూసి ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

లేపాక్షి ఆలయంలో అన్నదానం

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా దేవాలయానికి వచ్చిన వేలాది మంది భక్తులకు టీడీపీ మండల కన్వీనర్ జయప్ప, ఎంపీటీసీ సభ్యురాలు లలిత దేవాలయంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది అన్నవాయితీగా అన్నదానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. శుక్రవారం కావడంతో ప్రత్యేక అలంకరణతో పాటు చండీ హెూమం ఆయుధాల పూజ సంద ర్భంగా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విదేశీ భక్తులతో దేవాలయం కిటకిటలాడింది ఉదయం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో ఎలాంటి మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మృత్యు గంటికలు మోగిస్తున్న 44వ జాతీయ రహదారి

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు

స్పీడ్ బ్రేకర్లు వేయాలంటున్న వాహనదారులు స్థానికుల డిమాండ్

44వ జాతీయ రహదారిపై మృత్యుగంటికలు మోగిస్తోంది. ఈ రహదారి పై ప్రజల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నాయి. ఈ రహదారి పై వాహనాల రద్దీ సైతం అధికంగానే ఉంటోంది. రాప్తాడు-జాతీయ రహ దారి సర్కిల్ వరకు ప్రయాణాలు సాగించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరస్థితి.గతంలో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ.. నివారించాల్సిన అధికారులు ఆ దిశగా అడుగులు వేయకుండా పెడచెవిన పెడుతున్నారని రాప్తాడు గ్రామస్తులు, వాహనదారులు పేర్కొంటున్నారు.

విశాలాంధ్ర-రాప్తాడు: మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై మృత్యుగంటికలు మోగుతూనే ఉన్నాయి.రాప్తాడు గ్రామం-జాతీయ రహదారి సర్కిల్ వరకు వాహనచోదకులు, బాటసారులు వెళ్ళి రోడ్డు దాటుకునేటప్పుడు ఎక్కడ నుంచి ఏ వాహనం వచ్చి ఢీ కొంటుందోనని భయపడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. గత ఆగస్టులో గంజి యల్లమ్మ దంపతులు రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొని కాళువిరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. తాజాగా జాతీయ రహదారి పక్కన ఈనెల 10న రాప్తాడుకు చెందిన తలారి పోతులయ్య, మరో వ్యక్తి కాలినడకన వెళ్తున్నా కూడా వెనుక నుంచి కారు ఢీ కొని అక్కడక్కడే పోతులయ్య దుర్మ రణం చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికి త్స పొందుతున్నాడు. ఇలా ఈ జాతీయ రహదారి గుండా నిత్యం వాహనాల రద్దీ ఎక్కువై తరచూ ప్రమాదాలు జరుగు తుండటంతో వాహనదారులు, బాటసారులు సైతం మృత్యు వాత పడుతు న్నారు. జాతీయ రహదారిపై సరైన భద్రత చర్యలు తీసుకోక పోవడంతోనే ప్రమాదంలో జరుగుతున్నా యని ప్రజలు ఆ రోపిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటుచేస్తే కొంతవరకైనా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చన్న అభిప్రాయం స్థానికులు, వాహనదారుల నుండి వ్యక్తమవుతోంది.

నిరుపయోగంగా సర్వీస్ రోడ్డు

రాప్తాడు గ్రామ రైతులకు ఎక్కువగా అయ్యవారిపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా వ్యవసాయ తోటలు, పొలాలు, ఇల్లు ఉన్నాయి. రైతులు ప్రతిరోజు పొలాలకు వెళ్లి పంటలకు నీళ్ళు పెట్టుకునేందుకు పగలు, రాత్రితేడా లేకుండా ద్విచక్ర వాహనాలు ఎడ్లబండ్లు, కాలినడకన వెళ్తుంటారు. జాతీయ రహదారి దాటుకునే సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా అయ్యవారిపల్లికి వెళ్లే రహదారికి, జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డు ఉన్నా కూడా ముళ్లపొదలు పెరిగి నిరుపయోగంగా మారింది. పొలాలకు వెళ్లే వారితో పాటు ఇతర గ్రామాలకెళ్లే ప్రయాణికులు కూడా జాతీయ రహదారిపైనే వెళ్లాలి.డాల్ఫిన్ హెూటల్ దగ్గరలోని సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయండి మహా ప్రభో

రాప్తాడు వై.జంక్షన్‌లోని జాతీయ రహదారిని దాటుకునేటప్పుడు వాహన చోదకులు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోడ్లకూడలి కావడంతో ఏవైపు నుంచి ఎలాంటి వాహనం వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో రోడ్డు దాటుకునేటప్పుడు అనేకమంది ప్రమాదానికి గురై కాళ్లు, చేతులు విరిగిన పరిస్థితి కూడా ఉంది. దాదాపు 7 నెలల క్రితం విధి నిర్వహణలో భాగంగా రామగిరికి ద్విచక్ర వాహనంలో దంపతులు వెళ్తుండగా ఒకరు స్పాట్ లోనే దుర్మరణం చెందిన సంఘటన జరిగింది. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేయాలని ప్రజలు మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు.

ఒంటరి మహిళా హత్య కేసులో నిందుతుడి అరెస్టు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఒంటరి మహిళ హత్య కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పుట్టపర్తి కదిరి డిఎస్పీలు విజయ్ కుమార్ శివన్నారాయణస్వామి లతో కలసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఆమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామ సమీపంలోని ఏ ఎస్ఐ క్రిష్ణమూర్తికి చెందిన మామిడితోటలో తోటమాలిగా పని చేయుచున్న పెనుకొండ టౌన్ కి చెందిన బోయ రామలక్ష్మి భర్త: లేట్ నాగభూషణం అను ఆమెను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా ముఖముపైన, నుదిటిపైన మరియు ముక్కు పైన కొట్టి తీవ్రరక్తగాయాలు కలుగజేసి తన ఇంటిలో మంచంపైన పడి చనిపోయినది అని మృతురాలు కొడుకు అయిన పురుషోత్తం 08.10.2024 వతేదీ నాడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమడగూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది.ధర్యాప్తు ప్రారంబించినపుడు ఈ కేసు లో నేరస్థలములో ఎలాంటి ఆధారాలు లభించలేదు అలాగే మృతురాలి బంధువులు గాని ఫిర్యాదుధారుడు గాని ఎవరిపినా కూడా అనుమానం వ్యక్తం చేయలేదు . మృతురాలు మరియు నిందితుడు అంజి ఇద్దరు ఒకరినొకరు పరిచయస్తులు ,అయితే నిందితుడు అంజి ఏ ఎస్ ఐ క్రిష్ణమూర్తి మామిడితోటలో పని చేస్తూ ఉండేవాడు. అతనిని అక్కడ పనిచేయకుండా మాన్పించి మృతురాలు రామలక్ష్మి తాను పనిలో చేరిందని ఆమె మీద కక్ష పెంచుకొన్నాడు . అది మనసులో పెట్టుకొని ముద్దాయి మృతురాలిని చంపేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉండేవాడు . 06.10.2024 రాత్రి సుమారు 8:00 గంటల ప్రాంతంలో మృతురాలు నిందితుడికి ఫోన్ చేసి మద్యం తాగాలని ఉంది తీసుకొని రా అని చెప్పగా నిందితుడు ఇదే అవకాశం అనుకోని మద్యం తెసుకొని తోట వద్దకు వచ్చి ఒకసారి ఇద్దరు కలసి మద్యం సేవించారు ,తరువాత ముదాయి మృతురాలిని ఇష్టం వచ్చినట్లు కొట్టి తిట్టినాడు. తిరిగి ఇద్దరు కలసి కూర్చొని మద్యం తాగుదామని ముద్దాయి మందులో నీళ్ళు కలుపమని మృతురాలికి చెప్పగా, మృతురాలు మందు గ్లాసులో నీల్లకు బదులు తన యూరిన్ కలిపేది చూసి, ముద్దాయి మృతురాలితో గొడవ పెట్టుకొని, మరియు గతం లో ఉన్న పాత కక్షలు మనసులో పెట్టుకొని, ముద్దాయి చెలిక పారాతో మృతురాలును నుదిటి పైన మరియు ముక్కు పైన కొట్టి తీవ్ర రక్తగాయలు కలుగజేసి మృతురాలును రేకుల షెడ్ లో ఉన్న మంచంపైన పడవేసి అక్కడికక్కడే చంపివేసినాడు.ముద్దాయిని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శ్రీమతి ఎ.సునీత, ఎస్ఐ వెంకట నారాయణ, ఎస్బి సిబ్బందిని అభినందించడంతో పాటు సిబ్బంది విజయ్ కుమార్ సూర్యనారాయణ, జబీవుల్ల రవి లకు నగదు రివార్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో ఎస్పీతో పాటు డిఎస్పీలు విజయ్ కుమార్, శివన్నారాయణ స్వామి, సి ఐ సునీత, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, అమడుగు ఎస్ఐ వెంకటనారాయణ, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.